# సాంఘిక శాస్త్రము నందు నిరంతర సమగ్ర మూల్యాంకనము

**నిరంతర సమగ్ర మూల్యాంకనం ఫార్మాటివ్ మరియు సమ్మేటివ్ రూపాలలో ఉంటుంది.**

| నెల | నిర్వహించాల్సిన పరీక్ష | విభజించవలసిన గ్రేడులు | సాధనాలు |
|---|---|---|---|
| జూలై<br>సెప్టెంబర్<br>డిసెంబర్<br>ఫిబ్రవరి | ఫార్మేటివ్ అసెస్‌మెంట్ 1<br>ఫార్మేటివ్ అసెస్‌మెంట్ 2<br>ఫార్మేటివ్ అసెస్‌మెంట్ 3<br>ఫార్మేటివ్ అసెస్‌మెంట్ 4 | ఏ,బి,సి | పిల్లల నోటుపుస్తకాలు, డైరీలు, చెక్‌లిస్ట్‌లు, పోర్ట్ ఫోలియోలు, గోడపత్రికలు, క్విజ్, సెమినార్, జట్టు పనులు, ప్రాజెక్టులు, సమాచార పట్టికలు, మౌఖిక పరీక్షలు, రాత పరీక్షలు. |
| అక్టోబర్<br>ఏప్రిల్ | సమ్మేటివ్ అసెస్‌మెంట్ 1<br>సమ్మేటివ్ అసెస్‌మెంట్ 2 | ఏ,బి,సి | మౌఖిక పరీక్ష.<br>వ్రాత పరీక్ష. |

## నిరంతర సమగ్ర మూల్యాంకనం - ఫార్మాటివ్ అసెస్‌మెంట్ (సహజ మదింపు)

పాఠశాలలో సాంఘిక శాస్త్ర తరగతిలో జరిగే వివిధ రకాల అభ్యసన ప్రక్రియలలో పిల్లలు విద్యా ప్రమాణాలు ఎంత వరకూ సాధించారో పరిశీలించాలి. ఇందుకోసం భయరహిత వాతావరణంలో, పరీక్షల ఒత్తిడి, బట్టీ పట్టి సమాచారం గుర్తుంచుకునే బాధ లేకుండా ఫార్మాటివ్ అసెస్‌మెంట్, సమ్మేటివ్ అసెస్ మెంట్ ద్వారా పిల్లల ప్రగతిని మదింపు చేయాలి. 6,7 తరగతులలో సాంఘిక శాస్త్రములో ఫార్మాటివ్ అసెస్‌మెంట్ (సహజ మదింపు) ఎలా నిర్వహించాలో పరిశీలిద్దాం.

- సహజ మదింపు లేదా ఫార్మాటివ్ అసెస్‌మెంట్ ఒక పరీక్షలా కాకుండా రోజువారీ తరగతి గది అభ్యసన అనుభవాలు, పిల్లల శారీరక, మానసిక, ఉద్వేగ, సాంఘిక వికాసాలను పరిశీలించాలి.
- ప్రతి పాఠంలోనూ నిర్దేశించిన విద్యా ప్రమాణాలు ఎంత వరకు సాధించారో పరిశీలించాలి.
- “విషయావగాహన, ఇచ్చిన పాఠ్యాంశాన్ని అర్థం చేసుకోవడం – వ్యాఖ్యానించడం, సమాచార నైపుణ్యాలు, సమకాలీన అంశాలపై ప్రతిస్పందన, పటనైపుణ్యాలు, ప్రశంస, సునిశితత్వం” అనేవిద్యా ప్రమాణాలన్నింటినీ పరిశీలించి నమోదు చేయాలి.
- ఇందుకోసం తరగతి గది చర్చలు, పిల్లల నోటుపుస్తకాలు, సమాచార సేకరణ పట్టికలు, నివేదికలు, ప్రయోగ నివేదికలు, పిల్లల డైరీలు, డైరీలు, చెక్‌లిస్ట్‌లు, పోర్ట్‌ఫోలియోలు, గోడపత్రికలు, క్విజ్, సెమినార్, జట్టు పనులు, ప్రాజెక్టులు, సమాచార పట్టికలు సాధనాలుగా ఉపయోగించాలి.
- మౌఖిక, వ్రాత పరీక్షలను కూడా సాధనాలుగా ఉపయోగించవచ్చు.
- ప్రతి పాఠం జరుగుతున్నప్పుడు పిల్లల సామర్థ్యాలను పై సాధనాల ద్వారా గుర్తించి (ఏ,బి,సి) గ్రేడులు నమోదు చేయాలి.

- ఫార్మాటివ్ అసెస్‌మెంట్ సిలబస్ పూర్తి కాగానే అప్పటి వరకు జరిగిన పాఠాలలో పిల్లల సామర్థ్యాల సగటును లెక్కించి రాయాలి.
- అనుకున్న సామర్థ్యాలు సాధించని సందర్భంలో పిల్లలు మరల నేర్చుకోవడానికి అవకాశం కల్పించాలి అందుచే ఫార్మాటివ్ అసెస్‌మెంట్ ఒక నిర్ధిష్ట ప్రశ్నాపత్రంలో, నిర్ధిష్ట సమయంలో పూర్తిచేసే రకం పరీక్ష కాదని గుర్తించాలి.

## సమ్మేటివ్ అసెస్‌మెంట్ (సంకలిత మదింపు) ఎలా నిర్వహించాలి?

సమ్మేటివ్ అసెస్‌మెంట్ కూడా నిర్ధేశిత సామర్థ్యాలలో పిల్లల ప్రగతిని పరిశీలించే పరీక్ష వంటిది. ఇది కూడా బట్టీ పట్టడం, యాంత్రికంగా రాయడం, ఒత్తిడి లేనిదిగా ఉండాలి. నిర్ధేశించిన సిలబస్ పూర్తయిన తర్వాత వ్రాత లేదా మౌఖిక పరీక్షల రూపంలో సమ్మేటివ్ అసెస్‌మెంట్ చేయాలి. దీనిని ఎలా నిర్వహించాలో పరిశీలిద్దాం.

- నిర్ధారిత సిలబస్ ఆధారంగా ఉపాధ్యాయుడు స్వయంగా ప్రశ్నాపత్రం రూపొందించుకొని మదింపు చేయాలి.
- ఇతర సంస్థలు, వ్యక్తులు రూపొందించిన ప్రశ్నాపత్రాలు ఉపయోగించకూడదు.
- సమ్మేటివ్ అసెస్‌మెంట్‌లో మౌఖిక విభాగాన్ని వీలైనంత ముందుగా రోజువారీ బోధనా సమయంలో పిల్లలను వ్యక్తిగతంగా పరిశీలించి నమోదు చేసుకోవాలి. దీనిని రాత పరీక్ష సమయంలోనే నిర్వహించాల్సిన అవసరం లేదు.
- మౌఖిక విభాగంలో అన్ని సామర్థ్యాలపై పరిశీలించవచ్చు లేదా కొన్నింటిపైననే పరిశీలించవచ్చు. ఏయే సామర్థ్యాలను మౌఖికంగా పరిశీలించాలి అనేది ఉపాధ్యాయుడి నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది.
- క్విజ్, సెమినార్, డిబేట్ వంటి వాటి ద్వారా కూడా మౌఖిక పరీక్ష నిర్వహించవచ్చు.
- సమ్మేటివ్ అసెస్‌మెంట్‌లో ఫలితాలు పిల్లలకు వివరించి తమ సామర్థ్యాన్ని మరికొంత మెరుగు పరుచుకోవడానికి అవకాశం కల్పించాలి. క్రింది సన్నివేశాన్ని పరిశీలించండి.
- సమ్మేటివ్ అసెస్‌మెంట్‌లో రాత, మౌఖిక పరీక్ష అంశాలకు మాత్రమే ప్రాధాన్యత ఇవ్వాలి. ఏ మదింపు ఎప్పుడే నిర్వహించాలో పై పట్టిక లో ఇచ్చాము.

## ఫార్మాటివ్ అసెస్‌మెంట్ (సహజ మదింపు) నమూనా ప్రశ్నాపత్రం

1. **విషయావగాహన** – పిల్లల నోటుపుస్తకాలు, డైరీలు, రాతపరీక్షలు,పరిశీలనా పత్రాలు,మౌఖిక పరిశీలనలు, చర్చలు, క్విజ్.
2. **ఇచ్చిన పాఠ్యాంశాన్ని అర్థం చేసుకోవడం,** – నివేదికలు, టీచరు డైరీ, స్వీయ మూల్యాంకనం, మౌఖికంగా వ్యాఖ్యానించడం, చెప్పడం.
3. **సమాచార నైపుణ్యాలు** – ప్రాజెక్టు నివేదికలు, సమాచార పట్టీలు, నోటు పుస్తకాలు, సెమినార్‌లు.
4. **సమకాలీన అంశాలపై ప్రతిస్పందన** – పోర్ట్‌ఫోలియోలు, నోటు పుస్తకాలు, అనక్డోటల్ రికార్డు, పిల్లల డైరీ, డిబేట్లు, తరగతి గది చర్చలు.
5. **పట నైపుణ్యాలు** – పోర్ట్‌ఫోలియోలు, పిల్లల నోటుపుస్తకాలు,పిల్లల డైరీ, నల్లబల్ల పని, గోడ పత్రిక.
6. **ప్రశంస, సునిశితత్వం** – పోర్ట్‌ఫోలియోలు, నోటు పుస్తకాలు, అనక్డోటల్ రికార్డు, పిల్లల డైరీ.

**సూచన:** ఫార్మాటివ్ అసెస్‌మెంట్‌కు నిర్ధారిత ప్రశ్నాపత్రం ఉండదు. ఏఏ సాధనాల ద్వారా మదింపు చేసుకోవాలో ఉపాధ్యాయుడు గుర్తించి అమలు చేసుకోవాలి.

- ఫార్మాటివ్ అసెస్‌మెంట్‌లో అన్ని సామర్థ్యాలను ఏక మొత్తంగా మదింపు చేయడం కాకుండా పిల్లల స్థాయిని బట్టి ప్రాధాన్యత ఇవ్వాలి. ఉదాహరణకు సమాచార నైపుణ్యల సామర్థ్యంలో సమాచారాన్ని సేకరించగలుగుతున్నారా? పట్టికల రూపంలో నమోదు చేయగలుగుతున్నారా? విశ్లేశించి నిర్ధారణకురాగలుగుతున్నారా? అనే అంశాలను గుర్తించి దేనిలో మరింత సహకారం అవసరమో తెలుసుకొని వాటిని మెరుగుపరిచేలా శిక్షణ ఇవ్వాలి.

## ప్రగతిని ఎలా నిర్ధారించాలి: (గ్రేడింగ్)

పిల్లల ప్రగతిని మదింపు చేయడానికి “ఫార్మాటివ్ అసెస్మెంట్,సమ్మేటివ్ అసెస్‌మెంట్” విధానాలను పాటిస్తాము. సాధించిన సామర్థ్యాలను బట్టి వారి ప్రగతిని ఏ,బి,సి గ్రేడులుగా విభజించాలి.

- “ఏ” గ్రేడు అంటే నిర్ధారిత సామర్థ్యాలను పూర్తిగా సాధించినవారు.
- “బి” గ్రేడు అంటే నిర్ధారిత సామర్థ్యాలను దాదాపుగా సాధించినవారు.

- "సి" గ్రేడు అంటే నిర్ధారిత  సామర్థ్యాలను సాధించడానికి మరింత సహాయం అవసరమైనవారు.
- సూచన: ఫార్మాటివ్ అసెస్‌మెంట్‌లో వివిధ మదింపు సాధనాల ద్వారా పిల్లల ప్రగతిని పరిశీలించి ఉపాధ్యాయుడు ఒక నిర్ధారణకు రావాలి.
- పిల్లల సామర్థ్యాన్ని మదింపు చేసి ఏ స్థాయిలో ఉన్నారో తెలుసుకొవడానికి సాక్ష్యాధారాలను అందుబాటులో ఉంచుకోవాలి.

## సమ్మేటివ్ అసెస్‌మెంట్ (సంకలిృత మదింపు) – గ్రేడింగ్ నిర్ధారించడం.

విద్యా సంవత్సరంలో రెండు సార్లు అంటే అక్టోబరు, ఫిబ్రవరి మాసాలలో సమ్మేటివ్ అసెస్‌మెంట్ జరుగుతుంది. దీనికి ముందుగా రూపొందించుకున్న ప్రశ్నపత్రంలోనే నిర్వహించాలి. దీనిలో రాత, మౌఖిక సాధనాల  ద్వారా పిల్లల ప్రగతిని మదింపు చేయాలి. గ్రేడు నిర్ధారించడంలో పాటించవలసిన అంశాలను పరిశీలిద్దాం.

- సమ్మేటివ్ అసెస్‌మెంట్‌లో ప్రశ్నపత్రం విద్యాప్రమాణాల ఆధారంగానే రూపొందుతుంది.
- దీనిలో 7 విభాగాలుంటాయి.
- ప్రతి విభాగంలో 5 ప్రశ్నలుంటాయి.
- ఈ ప్రశ్నలు సామర్థ్యానికి చెందిన వివిధ కోణాలను పరిశీలించడానికి నిర్ధారించి ఉంటాయి.
- పిల్లలు రాసిన సమాధానాలను విశ్లేషించి ఏ,బి,సి,  గ్రేడులు ఇవ్వాలి.
- "ఏ" గ్రేడు అంటే నిర్ధారిత  సామర్థ్యాలను పూర్తిగా సాధించినవారు.
- "బి" గ్రేడు అంటే నిర్ధారిత  సామర్థ్యాలను దాదాపుగా సాధించినవారు.
- "సి" గ్రేడు అంటే నిర్ధారిత  సామర్థ్యాలను సాధించడానికి మరింత సహాయం అవసరమైనవారు.
- ఒక విభాగంలో ఇచ్చిన 5 ప్రశ్నలు ప్రతి ప్రశ్నకు రాసిన సమాధానాన్ని పరిశీలించి గ్రేడు ఇవ్వాలి.
- ఆరు విభాగాలలో పిల్లలు రాసిన సమాధానాలన్నింటినీ పరిశీలించి మదింపు చేయాలి.

విభాగానికి గ్రేడు నిర్ధారించడం.

- విభాగంలో ఉన్న 5 ప్రశ్నలలో పిల్లలు రాసిన  ప్రశ్నలు వాటికి వచ్చిన గ్రేడులు ఆధారంగా విభాగానికి గ్రేడు నిర్ధారించాలి
- విద్యా ప్రమాణాల ఆధారంగా మదింపు చేసేటపుడు దానికి సంబందించిన విభిన్న అంశాలను పరిగణనలోకి తీసుకున్నవాటినన్నింటినీ మదింపు చేయాలి.
- విషయావగాహన గురించి మదింపు చేసేటప్పుడు పిల్లల్లో వివరించడం, వర్గీకరించడం, పోలికలు భేధాలు చెప్పగలగడం, కారణాలు చెప్పడం, సూత్రాలు నిర్వచనాల గురించి విశ్లేషించడం ఉదాహరణలివ్వడం వంటి అంశాలన్నింటినీ పరిశీలించాలి.

- జట్టుపనులు, క్విజ్, సెమినార్, డిబేట్, క్షేత్ర పరిశీలనలు, సమాచార సేకరణలు, ప్రదర్శనలు మొదలైన సందర్భాలలో పిల్లలు తమ అభిప్రాయాన్ని వ్యక్తీకరించే పద్ధతిని, ఇతరులు చెప్పే విషయాలను వినే విధానాన్ని, తమ వంతు వచ్చేవరకు వేచి చూసే ధోరణిని, జట్టు సభ్యులతో ప్రవర్తించే విధానాన్ని కూడా పరిశీలించాలి. అయితే ఈ విధమైన అంశాలు నేరుగా ఏ విద్యా ప్రమాణం కిందికి రావుకదా అనే సందేహం కలగవచ్చు. కానీ వీటిని పిల్లల సాంఘిక ఉద్వేగ వికాసాల కోణంలో పరిశీలించాలి. వీటిని నమోదు చేసేటప్పుడు వివరణాత్మక సూచికలలో రాయాలి.
- వివరణాత్మక సూచికలలో విద్యాప్రమాణాలన్నింటిలో తప్పక పెంపొందింపవలసిన అంశాన్ని లేదా చక్కగా వ్యక్తీకరించిన అంశాన్ని రాయాలి.
- ఫార్మాటివ్ అసెస్‌మెంట్ చేయడానికి పిల్లల స్వీయ మదింపు, ఇతర ఉపాధ్యాయుల మదింపు, తల్లిదండ్రులు తోటి పిల్లల మదింపు కూడా పరిగణనలలోకి తీసుకోవాలి.
- ఒక సామర్థ్యానికి గ్రేడు నిర్ణయించాలంటే కింది పద్ధతిని అనుసరించాలి. సామర్థ్యం కింద ఇచ్చిన ఐదు ప్రశ్నలలో నాలుగు లేదా అంతకన్నా ఎక్కువ ప్రశ్నలకు “ఏ” గ్రేడులో ఉన్నట్లయితే సామర్థ్యం గ్రేడును “ఏ” గాను, మూడు లేదా అంతకన్నా ఎక్కువ ప్రశ్నలు “సి” గ్రేడులో ఉన్నట్లయితే సామర్థ్యం గ్రేడును “సి” గాను మిగిలిన అన్ని సందర్భాలను “బి” గాను నిర్ధారించాలి.
- పై విధంగా సమ్మేటివ్ అసెస్‌మెంట్‌లో ఇచ్చిన 6 విభాగాలకు గ్రేడింగ్ ఇచ్చిన తరువాత మొత్తంగా సబ్జక్టు గ్రేడును నిర్ణయించాలి.
- విద్యా ప్రమాణాలన్నీ సమాన ప్రాధాన్యత కలిగినవే అయినప్పటికీ 6 విభాగాల్లో 4 లేదా అంతకన్నా ఎక్కువ విభాగాలలో “ఏ” వచ్చినట్లయితే విద్యార్థి “ఏ” గ్రేడులో ఉన్నట్లుగాను, నాలుగు అంతకన్నా ఎక్కువ “సి” లు వచ్చినట్లయితే విద్యార్థి “సి” గ్రేడులో ఉన్నట్లుగాను, మిగిలిన అన్ని సందర్భాలను “బి” గాను నిర్ధారించాలి.

# విద్యార్థి ప్రగతి నమోదు రిజిష్టరు నమూనా

| వ. స ం. | పాఠం పేరు | విషయ అవగాహన | ఇచ్చిన పాఠ్యాంశాన్ని అర్థం చేసుకొని వ్యాఖ్యానించడం | సమాచార నైపుణ్యాలు | సమకాలీన అంశాల పట్ల ప్రతిస్పందన | పట నైపుణ్యాలు | ప్రశంస సునిశితత్వం | సబెక్టు గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | |
| | | | | | | | | |
| | | | | | | | | |
| | | | | | | | | |
| | | | | | | | | |

విద్యార్థి పేరు:.......................................   క్రమసంఖ్య:..................................

తరగతి:............................................   అడ్మిషన్ నెంబరు:............................

- పై నమూనాను ఫార్మేటివ్ అసెస్మెంట్ 1, ఫార్మేటివ్ అసెస్మెంట్ 2, ఫార్మేటివ్ అసెస్మెంట్ 3, ఫార్మేటివ్ అసెస్మెంట్ 4, సమ్మేటివ్ అసెస్మెంట్ 1, సమ్మేటివ్ అసెస్మెంట్ 2 లకు కూడా వచ్చే విధంగా రూపొందించుకోవాలి.
- రిజిష్టర్‌లో ఒక్కొక్క విద్యార్థికి ఒక్కొక్క పేజీ కేటాయించాలి.
- సబ్జక్టుకు సంబందించిన ప్రగతి వివరాలను విద్యార్థి ప్రగతి పత్రంలో నమోదు చేయడానికి సకాలంలో తరగతి ఉపాధ్యాయునికి లేదా ప్రధానోపాధ్యాయునికి అందజేయాలి.
- ఫార్మేటివ్ అసెస్మెంట్ ఒక సామర్థ్యానికి గ్రేడింగ్ నమోదు చేయడానికి ఎన్ని అధ్యాయాలను పూర్తిచేశామో అధ్యాయాల సంఖ్య ఆధారంగా సామర్థ్యానికి గ్రేడ్ నిర్థారించాలి.

| పూర్తి చేసిన పాఠాల సంఖ్య | సామర్థ్యం | ఏ | బి | సి |
|---|---|---|---|---|
| 1. | విషయ అవగాహన | రెండు 'ఏ' లు వచ్చినప్పుడు | మిగిలిన అన్ని సందర్భాలలో | రెండు 'సి' లు వచ్చినప్పుడు |
| 2 | | మూడు 'ఏ' లు వచ్చినప్పుడు | | మూడు ' సి ' లు వచ్చినప్పుడు |
| 3 | | మూడు అంతకన్నా ఎక్కువ 'ఏ' లు వచ్చినప్పుడు | | మూడు అంతకన్నా ఎక్కువ ' సి ' లు వచ్చినప్పుడు |
| 4 | | నాలుగు అంతకన్నా ఎక్కువ 'ఏ' లు వచ్చినప్పుడు | | నాలుగు అంతకన్నా ఎక్కువ 'సి' లు వచ్చినప్పుడు |
| 5 | | నాలుగు అంతకన్నా ఎక్కువ 'ఏ' లు వచ్చినప్పుడు | | నాలుగు అంతకన్నా ఎక్కువ 'సి' లు వచ్చినప్పుడు |
| 6 | | | | |

# గ్రేడింగ్ నమోదు చేయడం ఎలా?

### 1. విషయావగాహన

విషయావగాహనలో కారణాలు చెప్పడం, వివరించడం, ఉదాహరణ ఇవ్వడం, పోలికలు, భేధాలు, వర్గీకరించడం వంటి ప్రశ్నలు ఇవ్వాలి. వీటిలో పూర్తిగా చేయగల్గితే 'ఏ'గాను, కొన్ని తప్పులతో చేయగల్గితే 'బి' గాను, ఎక్కువ తప్పులతో లేదా పూర్తిగా రాయకున్నా, రాసినది సంబంధం లేకుండా ఉంటే 'సి' గ్రూప్‌గా నిర్ధారించాలి.

### 2. ఇచ్చిన పాఠ్యాంశాన్ని అర్థం చేసుకొని వ్యాఖ్యానించడం

ఏదైనా పాఠ్యాంశ ఆధారంగా ఇచ్చిన అంశంపై వ్యాఖ్యానించడం, విశదీకరించడం చేయగల్గితే 'ఏ'గాను, కొన్ని తప్పులతో చేయగల్గితే 'బి' గాను, ఏమి వ్యాఖ్యానించకున్నా, విశదీకరించకున్నా 'సి' గ్రూప్‌గా నిర్ధారించాలి.

### 3. సమాచార నైపుణ్యాలు

సమాచారాన్ని సేకరించడం, సేకరించిన సమాచారాన్ని పట్టికలో నమోదు చేయడం, నమోదు ఆధారంగా వి శ్లేషించడం, నిర్ధారణకు రావడం చేయగల్గితే 'ఏ'గాను, కొన్ని తప్పులతో చేయగల్గితే 'బి' గాను, ఎక్కువ తప్పులతో చే యగల్గితే 'సి' గ్రూప్‌గా నిర్ధారించాలి.

## 4. సమకాలీన అంశాలపై ప్రతిస్పందన

సమకాలీన అంశాలపై ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు పూర్తిగా రాయగల్గితే 'ఏ'గాను, కొన్ని తప్పులతో చేయ గల్గితే 'బి' గాను, ఎక్కువ తప్పులతో లేదా పూర్తిగా రాయకున్నా, 'సి' గ్రూప్‌గా  నిర్ధారించాలి.

## 5. పట నైపుణ్యాలు

పటంలో ఐదింటిని గుర్తించడం, పటాన్ని చదివి విశ్లేషించడం పూర్తిగా చేయగల్గితే  'ఏ'గాను, కొన్ని తప్పులతో చేయగల్గితే 'బి' గాను, ఎక్కువ తప్పులతో చేయగల్గితే , 'సి' గ్రూప్‌గా  నిర్ధారించాలి.

## 6. ప్రశంస

ప్రశంస క్రింద ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు పూర్తిగా రాయగల్గితే 'ఏ'గాను, కొన్ని  తప్పులతో రాయగల్గితే 'బి' గాను, ఎక్కువ తప్పులతో రాయగల్గినా, అసలు ఏమీ రాయకున్నా 'సి' గ్రూప్‌గా  నిర్ధారించాలి.

రిజిష్టర్‌లో సామర్థ్యాల వారీగా విద్యార్థి సాధించిన గ్రూప్ ఆధారంగా నమోదు చేయాలి.



**కె.యస్వీ. కృష్ణారెడ్డి,**

జిల్లాప్రజా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల,

రావులపాలెం,  తూర్పుగోదావరి జిల్లా,

ఫోన్ నెంబరు: 9492146689 (బిఎస్ఎన్ఎల్), 9059946759 (యూనినార్).



***K. SURESH***
ZP High School (Boys),
Srikalahasti.
Phone: 9441775926